క్లుప్తంగా

సరుకుల పంపిణీ



జనగామ: లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో అధ్యక్షుడు కామిని శ్రీనివాస్ బాబు అధ్యక్షతన ఎక్కలదేవి వెంకటేశ్వర్లు తండ్రి యాదగిరి వర్ధంతి పురస్కరించుకుని ఆదివారం వర్ధన్, శ్రీరాజేశ్వరి వృద్ధాశ్రమాలకు రూ.10వేల విలువ చేసే కిరాణా సరుకులను అందజేశారు. సేవ చేయడంలో ఉన్న సంతృప్తి ఎక్కడా దొరకదని వెంకటేశ్వర్లు అన్నారు. లయన్ పూర్వ రీజియన్ శ్రీరామ్ శ్రీనివాస్, క్లబ్ కార్యదర్శి గాదె వెంకటేశ్వర్లు, బొంతపల్లి నాగరాజు, కామిని సమ్మయ్య, కుందారపు లక్ష్మణ్, ఆశ్రమ నిర్వాహకులు కత్తుల లక్ష్మీరవీందర్, రాజేశ్వరి పాల్గొన్నారు.

ఘనంగా 'రామిని' జన్మదిన వేడుకలు



జనగామ: అంబేడ్కర్ సేవా సమితి, అమ్మఫౌండేషన్ ఆధ్వర్యంలో జనగామ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్, అంబేడ్కర్ సేవాసమితి గౌరవాధ్యక్షుడు రామిని హరీష్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లిగారి రాజు, అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారులు వంగ భీమ్‌రాజ్ రైల్వేస్టేషన్, వర్ధన్ అనాథ ఆశ్రమంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు అందజేశారు. అంతకు ముందు అనాథ పిల్లల సమక్షంలో కేక్‌కట్ చేశారు. రామిని హరీష్ ఆధ్వర్యంలో పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, కరోనా కష్టకాలంలో ప్రజలకు ఉచిత అంబులెన్స్, ఫ్రీజర్ సేవలు అందిస్తున్నారని రాజు తెలిపారు. కార్యక్రమంలో మాడిశెట్టి సంతోష్, తమ్మిశెట్టి నాగరాజు, పసునూరి రాజేష్, కొత్తపల్లి సుధాకర్, ప్రకాష్, మేకపోతుల ఆంజనేయులు, తేజావత్ అజయ్, పసునూరి రాజేష్, కార్తీక్, లకన్‌సింగ్ ఉన్నారు.

వివాహిత మృతి

లింగాలఘణపురం: మండలంలోని వడిచర్లకు చెందిన కొలుపుల భాగ్య (45) జనవరి 22న పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వడిచర్లకు చెందిన కొలుపుల మహేశ్‌తో 24 ఏళ్ల క్రితం కొత్తపల్లికి చెందిన భాగ్యతో వివాహం కాగా ముగ్గురు ఆడపిల్లలు జన్మించారు. అందులో ఇద్దరికి వివాహం చేశారు. మూడో కూతురు వివాహం సందర్భంగా భార్యభర్తల మధ్య వివాదం ఏర్పడి పురుగుల మందు తాగింది. చికిత్స పొంది ఇటీవలే ఇంటికి వచ్చింది. కాగా, శనివారం కడుపులో నొప్పి వస్తుందని తిరిగి ఆస్పత్రికి వెళ్లగా వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృత్యువాత పడింది. భాగ్య కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నిడిగొండలో ఎగిసిన మంటలు



రఘునాథపల్లి: మండలంలోని నిడిగొండ పాత గ్రామ పంచాయతీ సమీపంలోని ఇళ్ల మధ్య ప్రమాదవశాత్తు మంటలు ఎగిసి పడటంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళనకు గురైన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. మధ్యాహ్న సమయంలో దక్షిణమూర్తి వేద పండితుని ఇంటి సమీపంలో ఎండిన మొక్కల నుంచి మంటలు వ్యాపించాయి. అవి ఎగిసి పడి పక్కిళ్లకు వ్యాప్తి చెందడాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే ఫైరింజన్‌కు సమాచారం అందించి, బిందెలు, బకెట్లతో మంటలను అదుపులోకి తెచ్చారు. అయినా మంటలు చుట్టు ముట్టుతుండగా సకాలంలో ఫైరింజన్ చేరుకొని మంటలను ఆర్పడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదంలో రెండిళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

చిల్పూరు: మండలంలోని నష్కల్ గ్రామ బస్‌స్టేజీ సమీపంలో జాతీయ రహదారిపై ఆదివారం టాటా ఏస్ ట్రాలీ, కారు ఢీకొన్న ప్రమాదంలో పలువురికి గాయాలయ్యాయి. తరిగొప్పుల మండల కేంద్రానికి చెందిన ఇరుమల్ల సత్తయ్య కుటుంబ సభ్యులతో టాటా ఏస్ వాహనంలో హనుమకొండ మండలం ఐనవోలు మల్లికార్జున స్వామి దర్శనానికి బయలు దేరారు. ఈ క్రమంలో నష్కల్ గ్రామ బస్‌స్టేజీ సమీపంలో యూటర్న్ తీసుకుంటుండగా హనుమకొండ నుంచి హైదరాబాదుకు వెళ్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో ట్రాలీలో ప్రయాణిస్తున్న షెట్ట పోషమ్మ, ఇరుమల్ల అండాలులతో పాటు కారులో ప్రయాణిస్తున్న ఇండ్ల బన్నికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్సై ముత్యం రాజేందర్ సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకున్నారు.

బచ్చన్నపేటలో పోలియో చుక్కలు వేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి



జనగామ: చినరామన్‌చర్లలో..



నర్మెటలో..



జనగామ: గాయత్రి గార్డెన్‌లో..



పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

జిల్లా వ్యాప్తంగా ఆదివారం వాడవాడలా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ పోలియో రహిత ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్యులు, అంగన్‌వాడీ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్



జనగామ: 2వ వార్డులో పోలియో చుక్కలు వేస్తున్న కౌన్సిలర్ అనిత



జనగామ రూరల్: వడ్లకొండలో..



కొడకండ్ల: మొండ్రాయిలో.. ఎంపీపీ జ్యోతి



20వ వార్డులో.. కౌన్సిలర్ లక్ష్మి



తరిగొప్పుల: అంకుశాపూర్‌లో..



చిల్పూరులో..



దేవరుప్పులలో.. ఎంపీపీ సావిత్రి



రఘునాథపల్లి: కోమళ్లలో.. ఎంపీపీ వరలక్ష్మి

రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ఝాన్సీరాణి



స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన చింత ఝాన్సీరాణి ఒకే సారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించింది. ఘన్‌పూర్ ఎస్సీ కాలనీకి చెందిన నిరుపేదలైన చింత జాషువా, వినోద దంపతుల కుమార్తె ఝాన్సీరాణి కష్టపడి పట్టుదలతో చదివింది. ఈ క్రమంలో గురుకులంలో టీజీటీ ఉద్యోగం, కెమిస్ట్రీలో జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలకు ఒకే సారి ఎంపికైంది. దాంతో ఝాన్సీరాణితో పాటు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఝాన్సీరాణి కష్టపడి చదివి ఒకే సారి రెండు ప్రభుత్వ కొలువులను సాధించడంతో కాలనీవాసులు అభినందిస్తున్నారు.

వరంగల్ ఎంపీ సీటు అభ్యర్థిత్వాన్ని పరిశీలించండి



జనగామ: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ స్థానం నుంచి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా తన పేరును పరిశీలించాలని కోరుతూ ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు రామగళ్ల పరమేశ్వర్ ఆదివారం హైదరాబాద్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఏఐసీసీ కో ఆర్డినేటర్ కొప్పుల రాజును కలిసి విన్నవించారు. అనంతరం బయోడేటా నివేదికను ఆయనకు అందజేశారు.

బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరం



విద్యుద్దీపాలతో స్వాగత తోరణం



ఆలయ అధికారులకు సూచనలిస్తున్న సీఐ

బచ్చన్నపేట: మండలంలోని కొడవటూర్ గ్రామంలోని సిద్దేశ్వరాలయంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలను అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి చిందం వంశీ తెలిపారు. ఆదివారం ఆలయ ఆవరణలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ నుంచి 9వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నామని అన్నారు. 8వ తేదీన మహాశివరాత్రి పర్వదినాన శివ పార్వతుల కల్యాణం, 9వ తేదీ ఉదయం అగ్ని గుండ ప్రవేశం ఉంటుందని తెలిపారు. గెలుపు ఆశీర్వాదంతో ఈ పూజలు ముగుస్తాయని తెలిపారు. ఈ శివకల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఓం నమశివాయ, సదాశివుడు, మహాశివుడు, ఆయల సిబ్బంది రాజేందర్‌రెడ్డి, మధు, లక్ష్మికాంత్‌రెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు బందోబస్తు

సిద్దేశ్వరాలయంలో నర్మెట సీఐ సాయిరమణ, ఎస్సై కంకల సతీష్, అధికారులు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు అగ్నిగుండాలు, శివకల్యాణం నిర్వహించే స్థలాలను పరిశీలించారు. బ్రహ్మోత్సవాలకు పటిష్టమైన బందోబస్తు నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

'బీజేపీ ఎంపీ టికెట్ వెంకటేశ్వర్లుకు ఇవ్వాలి'

స్టేషన్‌ఘన్‌పూర్/జఫర్‌గఢ్: భారతీయ జనతా పార్టీ నుంచి వరంగల్ ఎంపీ టికెట్ తెలంగాణ మాల పోరాట సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లుకు ఇవ్వాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వంగ వేణు, దళితమోర్చా జఫర్‌గఢ్ మండల అధ్యక్షుడు ఇల్లందుల సారయ్య అన్నారు. ఘన్‌పూర్, జఫర్‌గఢ్‌లో వారు వేర్వేరు సమావేశాల్లో మాట్లాడారు. మొదటి నుంచి పెరుమాండ్ల వెంకటేశ్వర్లు బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి క్రమశిక్షణతో పనిచేస్తున్నారని, పార్టీ అధిష్టానం పిలుపుమేరకు ఘన్‌పూర్ నియోజకవర్గంలో తన సొంత ఖర్చులతో పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేలా కృషి చేస్తున్నారని, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా గత తొమ్మిదేళ్లుగా పనిచేస్తున్నారన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి నిస్వార్థంగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లుకు బీజేపీ నుంచి ఎంపీ టికెట్ ఇచ్చి సముచితస్థానం కల్పించాలని ఆయన కోరారు. సమావేశంల్లో నాయకులు నాగరాజు, నాగేందర్, సతీష్, గాదెపాక శ్రీను, యాదగిరి, వెంకటమ్మ, రమ, మల్లమ్మ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



నర్మెట: ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు



చిల్పూరు: చిన్నపెండ్యాలలో..

నర్మెట: మండలకేంద్రానికి చెందిన ముక్కెర బాలరాజు (38) ఉరివేసుకుని ఇటీవల ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా, పూర్వ విద్యార్థులైన ఆయన స్నేహితులు ఆదివారం బాధిత కుటంబాన్ని పరామర్శించి రూ. 30,400 సాయం అందించి స్నేహ బంధాన్ని చాటుకున్నారు. పరామర్శించిన వారిలో ఆకోజు అరుణ్ కుమార్, దేవర కరుణాకర్, పాతూరి రాజు, గడ్డం మహేష్, కన్నెబోయిన కరుణాకర్, ఎస్సెస్సీ 2007 బ్యాచ్ విద్యార్థులు ఉన్నారు.

చేయూత

చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన ఇల్లందుల వేణు తండ్రి ఉప్పలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, పూర్వ విద్యార్థులు వేణు స్నేహితులు బాధిత కుటుంబానికి 12వేల ఆర్థికసాయం అందజేశారు. తాళ్లపల్లి క్రాంతికుమార్, గడ్డమీది మహేందర్, బైరగోని వేణుగోపాల్, గడ్డమీది అశోక్, రామగుండం యాకయ్య, ఇల్లందుల మహేష్ ఉన్నారు.

ముత్తారంలో..

పాలకుర్తి: మండలంలోని ముత్తారంలో ఇటికాల సోమయ్య గుండె పోటుతో మృతి చెందాడు. కాగా, ఆదివారం ఎంపీటీసీ బొమ్మగాని మానస భాస్కర్ గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఎంపీటీసీ ఆర్థికసాయం అందజేశారు.

ముస్లింలకు అండగా కాంగ్రెస్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి: కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం కుటుంబాలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కోతులబాద గ్రామం సమీపంలోని కాశిగూడెంలో నూతన మసీదు భవనాన్ని ప్రారంభించి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. భవన నిర్మాణ దాత ఎం.డి సలీమొద్దీన్, అబ్దుల్ రహమాన్ పాల్గొన్నారు. ముస్లిం పెద్దలు షేక్ నన్నే సాహెబ్, షేక్ కాశీం, షేక్ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొబ్బాల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'బాలయేసు'లో సైన్స్ ఎగ్జిబిషన్



సైన్స్ ఎగ్జిబిషన్‌కు ముస్తాబవుతున్న స్కూల్

దేవరుప్పుల: మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లిషు మీడియం హైస్కూల్‌లో 23వ వార్షికోత్సవం పురస్కరించుకొని నేడు(సోమవారం) సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రయోగాత్మక, సృజనాత్మకత పరిజ్ఞానాన్ని వెలికి తీసే విద్యాబోధనతో ఉజ్వల భవిష్యత్ సంకల్పంతో సేవాధృక్పతంతో బాలయేసు విద్యాసంస్థ తోడ్పాటు అందిస్తుందన్నారు. ఇలాంటి తరుణంలో విద్యార్థుల మేథాశక్తిని వెలికితీసే యత్నంలో సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, హనుమాండ్ల ట్రస్టు చైర్‌పర్సన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్‌రెడ్డి, ఫాదర్ రెవ.థామస్ కిరణ్‌తోపాటు పలువురు రానున్నట్టు పేర్కొన్నారు.

వృద్ధులకు చేయూత హర్షణీయం



సామగ్రి అందజేస్తున్న ట్రస్టు ప్రతినిధులు

దేవరుప్పుల: అనాథ వృద్ధులకు దాతలు చేయూత నివ్వడం హర్షణీయమనీ ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేషం అన్నారు. ఆదివారం మండలంలోని సీతారాంపురం అనాథ వృద్ధ శరణాలయానికి మనోహర్ ట్రస్ట్, అమేజాన్ ఎంప్లాయిస్ గ్రాంట్స్ గివ్ ఆధ్వర్యంలో దుప్పట్లు, వంట సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నత విద్యనభ్యసించి ప్రయోజకులైన వారు మారుమూల ప్రాంతాల్లో నిరాదరణకు గురైన వ్యక్తుల సంక్షేమం కోసం పాటుపడడం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. మనోహర్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.అనంత్ కుమార్, సభ్యులు డాక్టర్లు పి.శ్రీనివాస్, రహమాన్ పాషా, దినేష్, హనుమంత్, మాజీ సర్పంచ్ రెడ్డిరాజుల రమేశ్, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఉప్పల సురేష్‌బాబు, గ్రామ అధ్యక్షుడు వరికెల రతన్‌జీ, శరణాలయం నిర్వాహకుడు మారోజు బ్రహ్మాచారీ తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత జ్ఞానం తప్పనిసరి



భగవద్గీతను పరిచయం చేస్తున్న సమితి సభ్యులు

రఘునాథపల్లి: భగవద్గీత సకల శాస్త్రాల సమన్వితమని, ప్రతీ ఒక్కరికి ఆ జ్ఞానం తప్పనిసరని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి సభ్యులు పంచాంక్షారీ, శంకర్, రామరాజులు అన్నారు. శివరాత్రిని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని కోమళ్ల, గోవర్ధనగిరిలో త్రైత సిద్ధాంత ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి రచించిన భగవద్గీత, అనుబంధ గ్రంథములను పరిచయం చేశారు. భగవద్గీత ప్రతి ఇంటిలో ఉండాలని, పారాయణం చేస్తే జీవితంలో ఎదురయ్యే అన్ని సవాళ్లను అధిగమించవచ్చన్నారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు సాయిరాజ్, అశోక్, ఉపేందర్, కోటి, రాము, రామకృష్ణ, యస్వంత్, వీరస్వామి, కృష్ణ, రాజలింగం, ఈశ్వర్ పాల్గొన్నారు.

పరామర్శ

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రానికి చెందిన భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ఘన్‌పూర్ మాజీ అధ్యక్షుడు గోనెల రాజ్‌కుమార్ తండ్రి చంద్రయ్య అనారోగ్యంతో ఆదివారం మృతిచెందగా బీఎస్ఆర్ కేఎస్ రాష్ట్ర కోశాధికారి తాటికొండ మధు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహంపై పూలమాల వేసి ప్రగాఢ సంతాపం తెలిపారు. సంఘం తరపున మృతుడి కుటుంబానికి చేయూతను అందిస్తామన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

పాలకుర్తి టౌన్: మండలంలోని పాలకుర్తి విద్యార్థులు కరాటే పోటీల్లో ప్రతిభను కనబర్చి బహుమతులను గెలుచుకున్నారని మాస్టర్ దేవేందర్ ఆదివారం తెలిపారు. ఎం.డి అన్వర్ బాష నేతృత్వంలో వరంగల్ జనత కన్వెన్షన్ హాల్లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఇన్విటేషనల్ కుంగ్ ఫూ కరాటే చాంపియన్‌షిప్–2024 పోటీల్లో న్యూస్టార్ చైనీస్ కుంగ్‌ఫూలో పాలకుర్తి విద్యార్థులు ప్రతిభను కనబర్చారని చెప్పారు. ఈ సందర్భంగా బహుమతులు గెలుచున్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

దుస్తుల పంపిణీ

జనగామ రూరల్: ఉద్యమకారుడు, జిల్లా జేఏసీ నాయకుడు ఆరుట్ల లోకమంతరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం పవన్ కల్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని పేద పిల్లలకు దుస్తులు అందజేశారు. సోసైటీ అధ్యక్షుడు జోగు భాస్కర్, శంకర్, అశోక్, ఉదయ్ పాల్గొన్నారు.

అన్నదానం

జనగామ రూరల్: పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా పట్టణంలో ఆదివారం వైద్య సిబ్బందికి లయన్స్ క్లబ్ ఆదాబ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. క్లబ్ సభ్యుడు అక్షయహోటల్ సౌజన్యంతో కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. క్లబ్ అధ్యక్షుడు శ్రీబాష్యం రఘు, మధు, ప్రవీణ్, సురేష్, సతీష్, ఆరోగ్య శాఖ అధికారి రహెమాన్, పాల్గొన్నారు.

హామీలను అమలు చేస్తాం

బచ్చన్నపేట: శాసన సభ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను సీఎం రేవంత్‌రెడ్డి తప్పకుండా అమలు చేస్తున్నారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జీరో విద్యుత్ బిల్లు రీడింగ్‌ను తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

సంక్షిప్త సమాచారం

ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు భూపోరాటం



జనగామ రూరల్: ఇళ్లు లేని ప్రతి పేదకి ఇంటి స్థలంతో పాటు రూ.5లక్షల మంజూరు చేసి పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఎం గ్రామ కార్యదర్శి మల్లేష్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని పసరమడ్ల గ్రామంలోని గ్రామ కంఠంలోని ప్రభుత్వ భూమిలో సీపీఎం ఆధ్వర్యంలో గుడిసేలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

బీఎస్ఆర్‌కేఎస్ కమిటీ ఎన్నిక

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని కొత్తపల్లిలో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం గ్రామ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. బీఎస్ఆర్‌కేఎస్ రాష్ట్ర కోశాధికారి తాటికొండ మధు, జిల్లా ప్రచార కార్యదర్శి చింత శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన కమిటీ వేశారు. కమిటీ అధ్యక్షుడిగా గోవిందు రవి, ఉపాధ్యక్షుడిగా గాదర యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా గోవిందు ఇసాక్, ప్రచార కార్యదర్శిగా మల్లిఖార్జున్, కోశాధికారిగా అన్వేష్, కమిటీ సభ్యులుగా రాజయ్య, సంపత్, రమేష్, శంకర్, రాజు, శస్త్ర ఖర్, చిన్ని, ప్రమోద్, రాజ్‌కుమార్ ఎన్నికయ్యారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ..

బచ్చన్నపేట: డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని వంగ సుదర్శన్‌రెడ్డి నగర్ గ్రామంలో పార్టీ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు మండల సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ అల్వాల ఎల్లయ్య తెలిపారు. ఆదివారం కమిటీని ఎన్నుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా వంగ సురేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు సనాది రామచంద్రు, బాలమల్లు, నర్సింహులు, జనరల్ సెక్రటరీగా పండుగ సుధాకర్, బాలమల్లు, కార్యదర్శి ఆలేటి రాములు, యూత్ అధ్యక్షుడిగా గొడుగు నవీన్, ప్రధాన కార్యదర్శి గొడుగు సాయికుమార్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నామని తెలిపారు.

నివాళి

చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తాళ్లపల్లి వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, ఎమ్మెల్యే కడియం శ్రీహరి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అవార్డుల ప్రదానం

పాలకుర్తి టౌన్: పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య సతీమణి లక్ష్మీబాయి స్మారకార్థం హైదరాబాద్‌లో సైన్స్ టాలెంట్ టెస్టు పోటీల్లో గెలుపొందిన వారికి అవార్డుల ప్రదానం ఆదివారం నిర్వహించారు. కాగా, పోటీల్లో విజేతలకు ప్రొఫెసర్ కోదండరాంతో కలిసి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి బహుమతులు అందజేశారు.

ఎస్సైని కలిసిన నాయకులు

రఘునాథపల్లి: నూతనంగా బాధ్యతలు చేపట్టిన రఘునాథపల్లి ఎస్సై నరేష్‌ను ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు వేర్వేరుగా మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సైకి పుష్పగుచ్ఛాలు, శాలువాలతో అభినందించారు.

చిల్పూరులో..

చిల్పూరు: చిల్పూరు ఎస్సై ముత్యం రాజేందర్‌ను ఆదివారం మండల కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సైని శాలువాతో సత్కరించారు.

ఉచితం.. తీర్థయాత్రలకు మహిళలు



దేవరుప్పుల: ప్రభుత్వం ఉచితంగా ఆర్టీసీ ప్రయాణ సదుపాయం కల్పించడంతో మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన 14 మంది మహిళలు తీర్థయాత్రలకు బయలుదేరారు. మహిళలంతా గుంపుగా బయలుదేరడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ఈ చిత్రాన్ని సాక్షి క్లిక్ మనిపించింది.

వైభవంగా శివపార్వతుల కల్యాణం



హోమంలో పాల్గొన్న భక్తులు

జనగామ రూరల్: మండలంలోని పెంబర్తి గ్రామంలో ఏకాంబరేశ్వరీ మహామ్మాయమ్మ దేవాలయంలో మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు జరిగాయి. 23వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం హోమం, పార్వతీ పరమేశ్వరుల కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి రంగు లక్ష్మణాచారి, రాజు, రంగు నరసిహాచారి, ఐలా సోమనర్సింహాచారి, గోవర్ధనచారి, అనంతచారి, మధుసూదన్ చారి తదితరులు పాల్గొన్నారు.

సముచిత స్థానం కల్పించాలి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం యాదవులకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు మార్క సంతోష్ యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సంఘం క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులు రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపరంగా అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. దేశ జనాభాలో అధిక శాతం ఉన్న యాదవులు సంఘటితమైతే ఏదైనా సాధించొచ్చన్నారు. కార్యక్రమంలో నాయకులు నక్క సిద్దులు, పెద్దిటి శ్రీనివాస్, యాదగిరి, ప్రవీణ్, శైలద్రి నరేష్, ప్రవీణ్, చెరుకు శ్రీనివాస్, మార్క భిక్షపతి, సిద్దయ్య, శ్రీనివాస్, కనుకయ్య పాల్గొన్నారు.